గ్రామాల అభివృద్ధికి కృషి



గ్రామస్తులకు నిధుల ప్రొసీడింగ్ పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- అయిలాపూర్‌లో అభివృద్ధి పనులకు భూమి పూజ

కోరుట్ల రూరల్, డిసెంబర్ 12 : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. అయిలాపూర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గల ఆదర్శ యూత్ భవనంలో బోరు బావి ఏర్పాటుకు గురువారం ఆయన స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి భూమి పూజ చేశారు. బోరు బావి ఏర్పాటుకు బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ నిధుల నుంచి మంజూరైన ప్రొసీడింగ్ పత్రాన్ని అందజేశారు. గ్రామంలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, సానుకూలంగా స్పందించి నిధుల మంజూరుకు కృషి చేస్తానన్నారు. అలాగే, నాగుల పేట గ్రామంలో మాజీ సర్పంచ్ కేతిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప పడిపూజకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు గట్ల అనంత స్వామి, గ్రామాధ్యక్షుడు బండి నరేశ్, రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, మాజీ ఎంపీటీసీ బోడ గంగాధర్, నాయకులు సింగిరెడ్డి నారాయణరెడ్డి, సందయ్య, రాజనర్సయ్య, తుక్కారెడ్డి, వెంకటస్వామి, బాబురావు, నరేందర్ రెడ్డి, లక్ష్మి, నరేశ్, ఆదర్శ యూత్ సభ్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థితో మాట్లాడుతున్న జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

సారంగాపూర్, డిసెంబర్ 12: విద్యార్థినులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ సూచించారు. మండల కేంద్రంలోని కస్తూర్బాలో బుధవారం తొమ్మిది మంది విద్యార్థులు అస్వస్థతకు గురై కళ్లుతిరిగి పడిపోవడంతో ఆరుగురు విద్యార్థినిలను జగిత్యాల ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మరో ముగ్గురిని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా చికిత్స చేసిన విషయం తెలిసిందే. కాగా, గురువారం జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు జిల్లా ఉప వైద్యాధికారి, వైద్యాధికారులు, ధర్మపురి, సారంగాపూర్ ఆర్‌బీఎస్‌కే టీమ్ సభ్యులు కస్తూర్బాలో 219 మంది విద్యార్థినులకు రక్తహీనత, ఇతర పరీక్షలు నిర్వహించారు. ఏడుగురు రక్తహీనతతో, 45 మంది చర్మ సంబంధిత సమస్యలతో పాటు ఇతర సమస్యలతో బాధపడుతున్నట్లు వైద్యాధికారులు పేర్కొన్నారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. రక్త హీనతతో బాధపడుతున్న ఏడుగురు విద్యార్థినులను జగిత్యాలకు రెఫర్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థులు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఐవో శ్రీనివాస్, వైద్యాధికారులు శివకుమారి, రాధ, సీహెచ్‌వో కుద్దుస్, ఆర్‌బీఎస్‌కే టీం వైద్యులు విజయ్‌కుమార్, అంజలి, రాహుల్, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, ఆర్‌బీఎస్‌కే టీం సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవం

జగిత్యాల, డిసెంబర్ 12: రాష్ట్రంలో గత పదేళ్లలో వయోధికుల సంఖ్య అరకోటికి చేరుకుందని రాష్ట్ర దివ్యాంగులు, వయోధికుల సంక్షేమ శాఖ సంచాలకురాలు బీ శైలజ పేర్కొన్నారు. తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ తొమ్మిదో ఆవిర్భావ దినోత్సవం, 2025 సంవత్సర డైరీ ఆవిష్కరణ కార్యక్రమాన్ని హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన శైలజ మాట్లాడుతూ, కేరళకు వెళ్లి అక్కడ అమలవుతున్న హెల్ప్‌లైన్ సేవలను అధ్యయనం చేసి, రాష్ట్రంలో ఏర్పాటుకు ప్రయత్నిస్తామన్నారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పీ నర్సింహారావు మాట్లాడుతూ, వయోధికుల డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. హైకోర్టు మాజీ న్యాయమూర్తి చంద్రకుమార్ మాట్లాడుతూ, ప్రతి గురువారం వయోధికులకు ఉచిత న్యాయ సలహాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్ రెడ్డి, ఓయూ విశ్రాంత ఆచార్యుడు మానస చెన్నప్ప, సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్ నర్సయ్య, రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు హన్మంత రెడ్డి, ఎండీ యాకూబ్, తదితరులు పాల్గొన్నారు.

భరణి నక్షత్ర పూజలు

ధర్మపురి, డిసెంబర్ 12: ధర్మపురి లక్ష్మీ నరసింహస్వామి ఆలయ అనుబంధ ఆలయమైన యమధర్మరాజు ఆలయంలో గురువారం భరణి నక్షత్రం సందర్భంగా స్వామి వారికి వేద పండితులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం భక్తులు స్వామి వారిని దర్శించుకొని, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, వేదపండితుడు బొజ్జ రమేశ్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

వీగిన అవిశ్వాస తీర్మానం

సారంగాపూర్, డిసెంబర్ 12: మండలంలోని కోనాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గురునాథం మల్లారెడ్డిపై గత నెల 16న జిల్లా సహకార సంఘ అధికారికి 9 మంది సభ్యులు అవిశ్వాస తీర్మాన పత్రం అందజేశారు. కాగా, గురువారం కోనాపూర్ సహకార సంఘ కార్యాలయంలో అవిశ్వాస తీర్మానంపై డీసీవో మనోజ్‌కుమార్ సమావేశం నిర్వహించారు. సంఘంలో మొత్తం 13 మంది సభ్యులు ఉండగా సంఘం చైర్మన్ మల్లారెడ్డిపై తొమ్మిది మంది సభ్యులు అవిశ్వాసం పెట్టగా, సమావేశానికి ఏడుగురు మాత్రమే హాజరుకావడంతో అవిశ్వాస తీర్మానం వీగిపోయినట్లు ప్రకటించారు. యథావిధిగా చైర్మన్‌గా గురునాథం మల్లారెడ్డి కొనసాగుతారని అధికారులు పేర్కొన్నారు.

నూతన కార్యవర్గ సభ్యులతో మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

కోదండరామాలయ కార్యవర్గం ప్రమాణ స్వీకారం

మారుతీనగర్, డిసెంబర్ 12: పట్టణంలోని శ్రీ కోదండరామాలయ కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం గురువారం ఆలయ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌తో పాటు కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ, కోదండ రామాలయం అభివృద్ధికి కృషి చేయాలని నూతన అధ్యక్షుడు డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, కార్యవర్గ సభ్యులకు సూచించారు. అంతకు ముందు ఆలయ నిర్వహణ ఖర్చులు, ఆదాయాన్ని కమిటీ సభ్యులు వివరించారు. నూతన కార్యవర్గ సభ్యులను శాలువాలతో సత్కరించి, అభినందనలు తెలిపారు. ఆలయ పురోగాభివృద్ధిపై చర్చించి, ధనుర్మాసోత్సవాలను ఘనంగా నిర్వహించాలని, అందుకు అవసరమైన నిధులను సమకూర్చి, కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఇక్కడ నూతన కార్యవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

ఏకరీతి ఆహార మెనూ కార్యక్రమం ప్రారంభంపై సమీక్ష

జగిత్యాల రూరల్, డిసెంబర్ 12: జిల్లా కేంద్రంలోని సమీకృత కార్యాలయాల సముదాయ మీటింగ్ హాల్లో గురువారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ వసతి గృహ సంక్షేమాధికారులు, ప్రిన్సిపాళ్లు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లతో అదనపు కలెక్టర్ బీఎస్ లత ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏకరీతి ఆహార కొత్త మెనూ కార్యక్రమం ప్రారంభంపై సమీక్షించారు. ఆయా వసతి గృహాల్లో ఈనెల 14న ఉదయం 11 నుంచి 12 గంటల వరకు వీఐపీల తనిఖీలు, 12 నుంచి 12.30 గంటల వరకు విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, ఒంటి గంటకు తల్లిదండ్రులతో కలిసి లంచ్ కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ఏకరీతి ఆహార మెనూ కార్యక్రమం ప్రారంభోత్సవంలో నిర్లక్ష్యం చేస్తే సంబంధిత వసతి గృహ సంక్షేమాధికారితో పాటు నాల్గో తరగతి సిబ్బందిని కూడా బాధ్యులను చేసి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అధికారి రాజ్‌కుమార్, జిల్లా విద్యాధికారి రాము, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సునీత, మైనార్టీ సంక్షేమాధికారి ఆర్ఎస్ చిత్రు, జిల్లా కోఆర్డినేటర్ వెంకటేశ్వర్ రావు, ఎంజేపీ గురుకుల పాఠశాలల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పీఆర్సీ ప్రకటించాలి

వెల్గటూర్, డిసెంబర్ 12: ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ వెంటనే ప్రకటించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి ఆగమయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని వివిధ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు గురువారం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సభ్యత్వం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల బాధ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్డీవోకు వినతి

జగిత్యాల టౌన్, డిసెంబర్ 12: కరీంనగర్ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరు లిస్టులో ఉన్న అనర్హుల పేర్లను తొలగించాలని ఆర్డీవో మధుసూదన్‌కు పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు, యాళ్ల అమర్‌నాథ్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. ప్రైవేట్ ఉపాధ్యాయుల ఫామ్-19 కుణ్ణంగా పరిశీలించి, పేర్లు ఓటరు లిస్టులో నమోదు చేయకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

విద్యార్థులను అభినందిస్తున్న అల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి

జగిత్యాల, డిసెంబర్ 12: చెస్టోబాల్ క్రీడ చాలా ప్రాముఖ్యమైనదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వీ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక శివ వీధిలోని అల్ఫోర్స్ ఈ-టెక్నో స్కూల్ విద్యార్థులు లక్కీరామ్, ఎండీ ఆజాద్ ఫాతిమా జాతీయస్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహించి, నాలుగో స్థానాన్ని కైవసం చేసుకున్న సందర్భంగా అభినందన సభ ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన నరేందర్‌రెడ్డి విద్యార్థులను అభినందించి మాట్లాడారు. అర్జెంటీనాలో ఆవిర్భవించిన చెస్టోబాల్ క్రీడా నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేకత సాధించిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం

మెట్‌పల్లి, డిసెంబర్ 12: మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకయ్యకు హైదరాబాద్‌లోని ప్రగతి ఫౌండేషన్ వారి 2024కు సంబంధించి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార్ వరించింది. మాజీ రాష్ట్రపతి డా. ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని వెంకయ్యకు ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ డా. వీఆర్ఎస్ రాజు చేతుల మీదుగా శాలువాతో సత్కరించి మెమోంటో, ప్రశంసా పత్రం అందజేశారు. వెంకయ్యను పలువురు అధ్యాపకులు, తదితరులు అభినందించారు.

డీఎస్పీ రాములుకు సత్కారం

మెట్‌పల్లి, డిసెంబర్ 12: మెట్‌పల్లి డీఎస్పీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన రాములును కోరుట్ల నియోజకవర్గ ఎస్సీ, ఎస్టీ జాయింట్ కమిటీ సభ్యులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించి, అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ జేఏసీ చైర్మన్ బర్ల సాయన్న, నాయకులు బాల్క శంకర్, బడే లక్ష్మణ్, మేకల హన్మాండ్లు, గోరుమంతుల ప్రవీణ్, సురేందర్, కట్ట నర్సాగౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

మల్లాపూర్, డిసెంబర్ 12: మండలంలోని చిట్టాపూర్, సాతారం, వేంపల్లి, సిరిపూర్ గ్రామాల్లో గల ఎరువుల దుకాణాల్లో ఏడీఏ రమేశ్ గురువారం తనిఖీలు చేపట్టారు. దుకాణాల్లో రికార్డులు, ఎరువుల నిల్వలను పరిశీలించి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ పాస్ మిషన్ ద్వారానే ఎరువులను రైతులకు విక్రయించాలని, ప్రతి దుకాణంలో తప్పనిసరిగా ధరల పట్టికను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇక్కడ ఏవో లావణ్య, ఏఈవోలు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి విరాళం

మారుతీనగర్, డిసెంబర్ 12: మెట్‌పల్లి పట్టణ శివ భక్త మార్కండేయ ఆలయ పునర్నిర్మాణానికి పసునూరి రాజ్‌కుమార్ దంపతులు రూ.25116 గురువారం పద్మశాలీ సంఘ పట్టణాధ్యక్షుడు ద్యావనపల్లి రాజారాంకి అందజేశారు. ఇక్కడ పద్మశాలీ సంఘం ఉపాధ్యక్షులు సంకు ఆనంద్, అన్నం నాగరాజు, కోశాధికారి బేతు భాస్కర్, ప్రచార కార్యదర్శి ద్యావనపల్లి గణేశ్, కార్యవర్గ సభ్యులు పిన్నంశెట్టి గంగాధర్, ఆడెపు రమణ, కట్కం గంగారాం, సంకు గంగాధర్, సంఘ సభ్యులున్నారు.

వైభవంగా వేంకటేశ్వర స్వామి కల్యాణం

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 12: మండల కేంద్రంలోని ధర్మస్వామి గుట్ట పై ఉన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో వెంకన్న కల్యాణం కన్నుల పండువగా అర్చకులు చక్రపాణి మాదవాచార్యులు ఆధ్వర్యంలో గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించారు. అనంతరం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారిని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు, నాయకులు కల్వకుంట్ల సుజిత్‌రావు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బుగ్గారం ఎంపీడీవో బాధ్యతల స్వీకరణ

ధర్మపురి, డిసెంబర్ 12: బుగ్గారం ఎంపీడీవోగా షేక్ అష్జల్‌మియా గురువారం బాధ్యతలు స్వీకరించారు. బుగ్గారం ఎంపీడీఓగా విధులు నిర్వహించిన శ్రీనివాస్ వారం క్రితం గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా, బుగ్గారం ఎంపీవోగా విధులు నిర్వహిస్తున్న షేక్ అష్జల్ మియా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎంపీడీవోగా అదనపు బాధ్యతలను స్వీకరించారు.

బాల్యవివాహాలు, లైంగిక వేధింపులను నివారించాలి

ధర్మపురి, డిసెంబర్ 12: బాల్యవివాహాలు, లైంగిక వేధింపుల నివారణ అందరి బాధ్యతగా గుర్తించాలని చైల్డ్ హెల్ప్‌లైన్ సిబ్బంది సూచించారు. నేరెళ్ల గ్రామంలోని అరబిందో హైస్కూల్లో గురువారం చైల్డ్‌హెల్ప్‌లైన్(1098) ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చైల్డ్ హెల్ప్‌లైన్ జాతీయ స్థాయిలో 24 గంటలు పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జాజాల రవీందర్, చైల్డ్ హెల్ప్‌లైన్ సిబ్బంది రజిత, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

సాగు భూములకు నీరందేలా కాలువ నిర్మించాలి

కథలాపూర్, డిసెంబర్ 12: కథలాపూర్ మండలం పోతారం గ్రామ పరిధిలో సాగు భూములకు నీరందేలా సూరమ్మ ప్రాజెక్టు కాలువ నిర్మించాలని కోరుట్ల ఆర్డీవో జీవాకర్‌రెడ్డికి రైతులు గురువారం వినతిపత్రం ఇచ్చారు. పోతారం గ్రామంలో సూరమ్మ ప్రాజెక్టు కాలువ పనులకు భూసేకరణపై గ్రామ సభ నిర్వహించారు. గ్రామ శివారులో 24 ఎకరాలు కాలువ పనుల్లో పోతుందని అధికారులు వివరించారు. కాగా, ప్రస్తుతం ఉన్న కాలువ డిజైన్‌తో తమ భూములకు నీళ్లందవని, గిరిజన తండా పక్క నుంచి కాలువ నిర్మిస్తే భూములకు నీళ్లందుతాయని రైతులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వినోద్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్‌గౌడ్, ఆర్ఐ నాగేశ్, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పేద యువతి వివాహానికి ఆర్థిక సాయం

కోరుట్ల, డిసెంబర్ 12: కోరుట్లకు చెందిన పందిరి కృష్ణ కూతురు మేఘన వివాహానికి నూతన వస్త్రాలు, పుస్తె మట్టెలు, వంట సామగ్రిని పట్టణానికి చెందిన న్యాయవాది తోకల రమేశ్ అందించి ఔదర్యాన్ని చాటుకున్నారు. రమేశ్‌ను పలువురు అభినందించారు. ఇక్కడ న్యాయవాది రాంగోపాల్, నాయకులు మల్లయ్య, గణేశ్, తిరుమల్, గంగపుత్ర సంఘం ప్రతినిధులు ఉన్నారు.

జడ్పీ మాజీ చైర్‌పర్సన్ పరామర్శ

జగిత్యాల రూరల్, డిసెంబర్ 12: జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రెంటం సత్తన్నకు వెన్నుపూస సర్జరీ కాగా గురువారం జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత-సురేశ్ పరామర్శించి, ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు జావిద్, ప్యాక్స్ డైరెక్టర్ పోచమల్లు, మండల మహిళా అధ్యక్షురాలు లక్ష్మీసులోచన, తదితరులున్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల క్రమబద్ధీకరణకు కృషి

జగిత్యాల, డిసెంబర్ 12: రాష్ట్రంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల క్రమబద్ధీకరణకు కృషి చేస్తామని పలువురు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మెకు గురువారం పీఆర్‌టీయూ-టీఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆనందరావు, అమర్‌నాథ్ రెడ్డి, రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా గౌరవాధ్యక్షుడు సూర్యనారాయణ, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గంగరాజం, రవీందర్, విఠలయ్య, అంజయ్య, మీసాక్ అహ్మద్, టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేశ్, జిల్లా అధ్యక్షుడు రాంచంద్రం, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాజు మద్దతు ప్రకటించారు.

రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం

మేడిపల్లి, డిసెంబర్ 12: రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని జిల్లా విద్యాధికారి రాము పేర్కొన్నారు. భీమారం మండలం దేశాయిపేటలో గురువారం విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సైకిళ్లు పంపిణీ చేశారు. అనంతరం జిల్లా విద్యాధికారిని విద్యార్థులు, ఉపాధ్యాయులు సన్మానించారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు ఏపీఎల్ఎన్ చారీ, మాజీ అధ్యక్షుడు మంచాల కృష్ణ, టీవీ సూర్యం, ఎంఈవో మధుసూదన్‌రెడ్డి, పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్ష, తదితరులు పాల్గొన్నారు.

పోస్టాఫీసుల తనిఖీ

కథలాపూర్, డిసెంబర్ 12: భూషణరావుపేట, కథలాపూర్‌లోని పోస్టాఫీసులను కరీంనగర్ డివిజనల్ పోస్టల్ సూపరింటెండెంట్ శివాజీ గురువారం తనిఖీ చేశారు. పోస్టాఫీసుల్లోని రికార్డులను పరిశీలించారు. డిపాజిట్ డబ్బుల వివరాలు సేకరించారు. ఉత్తరాల బట్వాడ తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బీపీఎం అరుణ్ ఉన్నారు.

అన్నదానం

జగిత్యాల, డిసెంబర్ 12: ఎమ్మెల్సీ ఎల్ రమణ కుమారుడు కార్తికేయ పుట్టిన రోజు సందర్భంగా జిల్లా కేంద్రంలోని వాల్మీకి ఆవాసంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతానని కార్తికేయ తెలిపారు.

ఖాతాదారులకు అవగాహన

గొల్లపల్లి, డిసెంబర్ 12: ఖాతాదారులు బ్యాంక్ లావాదేవీలపై కనీస అవగాహన కలిగి ఉండాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లక్ష్మీపూర్ బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ ఐశ్వర్య సూచించారు. వెంగళాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో గురువారం ఆమె ఖాతాదారులతో అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బలభక్తుల కిషన్, మాజీ ఉపసర్పంచ్ మల్లారెడ్డి, ఖాతాదారులు గాయత్రి, రంగు లచ్చాగౌడ్, రాసమల్ల సురేశ్, పంచాయతీ కార్యదర్శి విజయ్ పాల్గొన్నారు.

నాగాలయం హుండీ లెక్కింపు

రాయికల్, డిసెంబరు 12: మండలంలోని కొత్తపేట శ్రీ రాజరాజేశ్వర నాగాలయం హుండీ లెక్కింపు గురువారం నిర్వహించారు. హుండీ ద్వారా రూ.2,19,518 వచ్చినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ రాజమౌళి, ఈవో విక్రమ్ గౌడ్, అర్చకుడు రాజేశ్వర శర్మ, చైర్మన్ దానవేణి రాము యాదవ్, బత్తిని రాజేశం, కాటిపెల్లి రాజశేఖర్, గణవేణి అశోక్, మాదాసు మహేశ్, బోదాసు రాజిరెడ్డి, వెంకటి, సత్తయ్య, నాగిరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

పేదలకు ఇండ్లు, స్థలాలివ్వాలి

జగిత్యాల, డిసెంబర్ 12: జిల్లాలో నిరుపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో గురువారం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు గర్వందుల రమేశ్ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు తిరుపతి నాయక్, కోమటి చంద్రశేఖర్, మల్యాల సురేశ్, నాయకులు వెంకటా చారి, బొర్ర శేఖర్, రఫిక్, తదితరులు పాల్గొన్నారు.

16 నుంచి జిల్లా స్థాయి క్రీడా పోటీలు

జగిత్యాల టౌన్, డిసెంబర్ 12: జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద మినీ స్టేడియంలో ఈ నెల 16 నుంచి 21 వరకు సీఎ కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి డాక్టర్ కోరుకంటి రవికుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 16న వాలీబాల్, చెస్, జూడో, 17న కబడ్డీ, బాక్సింగ్, బిలియర్డ్స్, స్నూకర్, బ్యాడ్మింటన్, స్విమ్మింగ్, 18న ఖోఖో, ఫుట్‌బాల్, 19న అథ్లెటిక్స్ (100 మీటర్లు, 400 మీటర్లు), నడక (400, 800) ఎండబ్ల్యూ, లాంగ్‌జంప్, షాట్‌పుట్, యోగా, కిక్‌బాక్సింగ్, 20న నెట్‌బాల్, సైక్లింగ్, బాస్కెట్‌బాల్, 21న హ్యాండ్‌బాల్, బేస్‌బాల్, వుషు, రెజ్లింగ్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎస్‌కేఎన్ఆర్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, గీతా విద్యాలయంలో 16 నుంచి 21 వరకు క్రికెట్ పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుడి మృతి

జగిత్యాల/జగిత్యాల రూరల్, డిసెంబర్ 12: జగిత్యాలలోని కృష్ణానగర్‌కు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు చేని నగేశ్ (61) గురువారం మృతి చెందారు. చేని నగేశ్ మలి దశ తెలంగాణ ఉద్యమ జేఏసీలో క్రియాశీల పాత్ర పోషించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు నగేశ్ సుపరిచితుడు. ప్రస్తుతం పూసల సంఘానికి గౌరవాధ్యక్షుడిగా కొనసాగుతుండగా, సంఘం రాష్ట్ర కమిటీలో ఉపాధ్యక్షుడిగా కూడా కొనసాగారు. నగేశ్ కుటుంబసభ్యులను మాజీ మంత్రి రాజేశం గౌడ్ పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అలాగే, నగేశ్ మృతి పట్ల జగిత్యాలకు చెందిన రాజకీయ ప్రముఖులు, మేధావులు, విద్యావంతులు సంతాపం తెలిపారు.

ఖాతాదారుడికి తెలియకుండానే డబ్బులు ఖాళీ

- రూ. 34,500 వేలు మోసపోయిన కథలాపూర్ వాసి

కథలాపూర్, డిసెంబర్ 12: మండల కేంద్రానికి చెందిన కల్లెడ ప్రసాద్‌కు తెలియకుండానే తన బ్యాంక్ ఖాతాలోంచి నగదు పోయిన ఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. బాధితుడు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. కల్లెడ ప్రసాద్‌కు కథలాపూర్‌లోని యూనియన్ బ్యాంక్‌లో ఖాతా ఉంది. అతని కుమారుడు దుబాయ్ నుంచ